# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-23005700; ఫాక్స్ : 011-23005787

తేదీ: ఫిబ్రవరి 03, 2014

## బీజేపి జాతీయ సంవాద్ధాత శ్రీమతి నిర్మలా సీతారామన్ గారి పత్రికా ప్రకటన

శ్రీ నరేంద్ర మోడీ గారిని, గుజరాత్ బీజేపీని, గుజరాత్ ప్రభుత్వాన్ని కించపరిచేందుకు ఎటువంటి అవకాశం దొరికింది అనిపించినా కాంగ్రెస్ పార్టీ మరోసారి ఆలోచించకుండానే దానిని చేపడుతుంది. ఈసారి కూడా, పూర్వాపరాలు పరిశీలించకుండానే, వాళ్ళు ఒక అవకాశాన్ని వినియోగించడానికి చెంగున ఎగిరారు, కానీ పరిశీలిస్తే ఆ అంశం కాంగ్రెస్ యొక్క విఫలతనే ఎత్తి చూపుతున్నది.

పేదరిక స్థాయిని ఆదాయం లేక వినియోగం ఆధారముగా నిర్ణయించాల్సిన బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వం యొక్క పని. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఆ అంకెను మారిస్తేకూడా, రాష్ట్ర ప్రభుతాలకు దానిని అమలు చేసే అదికారం కేంద్ర ప్రభుత్వం యొక్క సంబంధిత విభాగం ఆదేశించిన పిమ్మటనే తప్ప ఆ క్రొత్త అంకెలను వాడరాదు. నెలసరి ఆదాయం లెక్కలు రూ. 501/ 324 ఆధారముగా పట్టణాల్లో/గ్రామాల్లో పేదరిక స్థాయిని నిర్ణయించడానికి వాడాలని భారత ప్రభుత్వం 2004లో నిర్ణయించింది; దీనిని భారత ప్రభుత్వం ప్రతిపాదించిన లెక్కగా గుజరాత్ ప్రభుత్వం యొక్క ఆహార, పౌర సరఫరాల శాఖ ప్రకటించింది. ఈ లెక్కలు గుజరాత్ ప్రభుత్వం నిర్నయించినవికావు, అని గమనించాలి. ఒక్క ఆదాయం ఆధారముగానే కాకుండా వారివద్దఉన్న టెలివిషన్, రేడియో లేక సైకిల్ లాంటి వస్తువులను బట్టి కూడా పేదరికం దిగువన ఉన్న వారిని నిర్ణయిస్తారు. దీనిని ఆస్తి ఆధారముగా నిర్ణయించడం అంటారు.

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాతిపదిక ప్రకారం గుజరాతులో 21 లక్షల కుటుంబాలు మాత్రమే పేదరిక రేఖకు దిగువన (బి.పి.ఎల్.) ఉన్నట్టు తేల్చారు. కానీ దీని ఆధారముగా ఆ వర్గంలో ఉండవలసిన వారిని అది సరిగ్గా నివేదించడం లేదని తెలుసుకొని, గుజరాత్ ప్రభుత్వం మరో 11 లక్షల బి.పి.ఎల్. కుటుంబాలను తమ ఖర్చుతో గుర్తించింది. అంటే ఆ 11 లక్షల మంది బి.పి.ఎల్. కుటుంబాలకు పూర్తిగా గుజరాత్ ప్రభుత్వ సబ్సిడీతో ఆహార దాన్యాలను అందజేస్తూంది. అందువలన 21

లక్షల మందే కాకుండా మొత్తం 32 లక్షల మంది లబ్ది పొందుతున్నారు. ఈ ప్రక్రియను చాలా సఫలమైన పేదరిక నిర్మూలన పదకంగా సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది.

ఈ ప్రమాణాలను పెంచుతూ తిరగవ్రాయవలసిన అవసరాన్ని గుర్తుచేస్తూ కేంద్ర ప్రభుత్వానికి 2004నుండి గుజరాత్ ప్రభుత్వం వ్రాసిన ఉత్తరాలకు ఇప్పటికీ జవాబులేదు. ఒకదాని తరువాత ఒకటి కమిటీలు కూర్చొని దానిని చర్చించడమే గానీ గత పదేన్లుగా ప్రమాణాలను మార్చలేదు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు చెబుతున్నట్టు, శ్రీ నరేంద్ర మోడీ ప్రణాళిక సంఘాన్ని కదిలించింది అనడం గత పదేన్లుగా కొనసాగిస్తున్న కోరికను ఇప్పటికీ మన్నించక పోవడం వలన జరిగిందే.

అలా కాంగ్రెస్ పార్టీ ఎంతో ఆవేదనతో గుజరాత్ ముఖ్య మంత్రిని విమర్శించింది, దానిలో మొత్తం తమతప్పు ఉన్నదని తెలుసుకోకుండానే చేసినది. ఈ విషయాన్ని నిరూపించడానికైనా, ఈ విషయాన్నీ గుర్తు చేస్తూ గుజరాత్ ప్రభుత్వం కేంద్రానికి వ్రాసిన ఉత్తరాలను విడుదల చేస్తుందని బిజేపి భావిస్తున్నది.

<u>**తప్పుడు ఆరోపణలు చేసే హక్కు, అబద్ధాలు చెప్పే హక్కు**</u>

ఆం ఆద్మీ పార్టీ (ఎ.ఎ.పి.) ఏదో సాధించామని అనుకొంటుంటే, వారు దానిని తమకు తామే ఆపాదించు కొంటున్నట్టు ఉన్నది. అది రాజ్యాంగం ఈ దేశంలో ఎవరికీ కల్పించని హక్కుగా కనిపిస్తున్నది. ప్రత్యామ్నాయ రాజకీయాలను కల్పిస్తామనే నేపముతో వారు తమ ప్రత్యర్థులపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని వారు ఒక మౌళిక హక్కుగా వారికి వారే సంతరించుకొన్నారు. విశ్వాసాన్ని, గుర్తింపును, ఇతరుల దృష్టిని ఆకట్టుకొనే ఆదుర్దాలో వారు బీజేపీలో ప్రముఖ నాయకుల పేర్లను వినియోగించేందుకు కూడా వెనుకాడడం లేదు. ఎ.ఎ.పి. నాయకులు ఎవరైతే బీజేపి నాయకులపై ఆరోపణలు విసురుతున్నారో వారు సాక్ష్యాలతో సహా వారి ఆరోపణలను వివరించక పోవడం పూర్తిగా ఖండించదగినది వ్యవహారం. అది పూర్తిగా తప్పుడు ఆరోపణల, తప్పుడు ప్రచారం, అపకీర్తి కలిగించే ఆరోపణల క్రిందికి వస్తున్నది.

ఎ.ఎ.పి., ఏదయితే అవినీతిపరమైన కాంగ్రెస్ మద్దతును పొందడానికి వేనుకాడలేదో, ఎవరినయితే వారు 'దొంగలని' పిలిచారో, ఢిల్లీ ముఖ్య మంత్రి ఎవరయితే తాను ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ మద్దతును తీసుకోనని తన పిల్లలపై ఒట్టు వేసారో, ఆయన ఇప్పుడు ఆ ఒక్కొక్క విషయంలోనూ వెనక్కి తిరుగుతున్నారు.

- వాళ్ళు అవినీతి కాంగ్రెస్ మద్దతుతో అధికారములో కొనసాగుతున్నారు.
- అనుకూలంగా మారగలిగిన వారి అవినీతిపరుల చిట్టాలో షీలా దీక్షిత్ ను చేర్చే ధైర్యం వారికి లేదు.

- ఇప్పటివరకు ఎ.ఎ.పి. కాంగ్రెస్ పైనగానీ, దాని నాయకత్వం పైనగానీ ఒక్క చర్యకూడా తీసుకోలేదు. వారు ఇప్పుడు ప్రజల నుండి సాక్ష్యాలను కోరుతున్నారు. వారు అధికారములోకి రాక మునుపు కూడా ఇలాగే సాక్ష్యాలు లేకుండానే ఆరోపనలు చేసారా?
- ఢిల్లీలో విద్యుత్తు చార్జీలు పెరుగుతున్నాయి. ఎ.ఎ.పి. చేసిన వాగ్దానాలు ఏమయ్యాయి?
- ఢిల్లీలో పాల ధరలు పెరిగాయి. ఇది ఢిల్లీలో ఎందుకు జరుగుతున్నదని ఎ.ఎ.పి., కాంగ్రెస్ లు జవాబుచేప్పాలి.
- ఉగాండా నివాసులపై దాడి చేసిన ఎ.ఎ.పి. ఎక్కడున్నది? మన ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న మన సహోదరులను ఎందుకు ఆదికోవడము లేదు?

వారు ఢిల్లీని దానిలో ఉన్న సంస్థాగత పరిపాలనా యంత్రాంగం ద్వారా పాలనను కొనసాగించాలని ఎ.ఎ.పి.కి బీజేపి గుర్తు చేయాలనుకొంటున్నది. ప్రతి రోజు ఒక పత్రికా సమావేశంలో సాక్ష్యాధారాలు లేని ఆరోపణలతో కూడిన పట్టీలను విడుదల చేస్తూ లేక తప్పుడు వాదాలు చేయడం సుపరిపాలన అనిపించుకోదు. క్రొత్త ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తరువాత ఢిల్లీ ప్రజలు నిస్సహాయులుగా మిగిలారు.

**(ఇంజినీర్ అరుణ్ కుమార్ జైన్)**

*ఆఫీసు సెక్రటరి*